టీజీపీఎస్సీ సభ్యుడిగా ప్రొ.లక్ష్మీకాంత్ రాథోడ్

లాలాపేట: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ నియామకంపై తెలంగాణ జూనియర్ కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఈయన గతంలో పాలమూరు విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్స లర్‌గా బాధ్యలు చేపట్టడం భారతదేశంలో తొలిసారి అని పేర్కొన్నారు.

అంబేడ్కర్ వర్సిటీ అడ్మిషన్ల గడువు నేటితో పూర్తి

సనత్‌నగర్: డా. బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం, పీజీ ప్రథమ సంవత్సర అడ్మిషన్ల చివరి గడువు గురువారంతో ముగిస్తుందని బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ డా.ఎం.రామాచారి తెలిపారు. డిగ్రీ 2, 3 సంవత్సర అడ్మిషన్ ఫీజులు సెప్టెం బర్ 26తో ముగియనున్నట్లు తెలిపారు.

నాలాపై పాదాచారుల వంతెన నిర్మాణం

చిలకలగూడ: సీతాఫల్‌మండి డివిజన్ చిలకల గూడ సాయిలత ఫంక్షన్‌హాల్ ప్రాంతం వద్ద నాలాపై పాదాచారుల వంతెన నిర్మాణం చేపట్ట నున్నట్లు కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు నాలాపై నిర్మిం చిన పాదాచారుల వంతెన కూలిపోయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామ న్నారు. నాలా నుంచి తీసిన పూడికతీత, మట్టిని వెంటనే అక్కడి నుంచి డంపింగ్‌యార్డుకు తర లించే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్‌ను కోరామన్నారు. నాలా పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ ఏఈ కౌశిక్ పాల్గొన్నారు.

కనీస పెన్షన్ పెంచాలి



వినతిపత్రం అందిస్తున్న ఎన్‌ఏసీ తెలంగాణ కమిటీ ప్రతినిధులు

సనత్‌నగర్: రాష్ట్ర ఈపీఎస్–95 పెన్షన పెన్షన్ పెంచాలని కోరుతూ ప్రశాంత్‌నగర్‌లోని పీఎఫ్ కార్యాలయం వద్ద ఎన్‌ఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెన్షర్లు ధర్నాకు దిగారు. అధ్యక్షుడు శ్రీలక్ష్మి కరవది, జనరల్ సెక్రటరీ వైవీ సుబ్బయ్య, ఏపీబీఈఎఫ్ మాజీ సెక్రటరీ పూర్మానీ మల్లారెడ్డిలతో పాటు కమిటీ సభ్యులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజ రయ్యారు. ఈ మేరకు పీఎఫ్ అధికారికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కనీస పెన్షన్ రూ.7,500లు, డీఏ, మెడికల్ బిల్లుల రీయింబర్స్‌మెంట్, ఆర్‌టీసీ రిలీజ్ చేయాలంటూ వారు డిమాండ్ చేశారు.

శ్రీనివాస్‌కు డాక్టరేట్



లాలాపేట: నేడు వ్యవసాయ రంగంలో ఆహార భద్రతకు ఏర్పడబోయే ప్రమాదం గురించి శ్రీనివాస్ కత్తెరసాల తన పీహెచ్‌డీ గ్రంథంలో పేర్కొన్నారు. ఓయూలో సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు డాక్టర్ రామ్ షఫర్డ్ పర్యవేక్షణలో నాలెడ్జ్ అండ్ ప్లాన్స్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్: ఏ కంపారేటీవ్ స్టడీ ఆఫ్ కన్జర్వేటీవ్ అండ్ ఇంటె న్సివ్ ఫార్మర్స్ ఆఫ్ కొమురం భీం ఆసిఫాబాద్ డిస్ట్రిక్ అనే అంశంపై సమగ్రమైన పరిశోధన గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. ఇం దుకు ఓయూ పరీక్షల విభాగం శ్రీనివాస్ కత్తెరసాలకు పీహెచ్‌డీ డాక్టరేట్‌ను ప్రకటించిం ది. తన పరిశోధనకు సహకరించిన డాక్టర్ బీనవేణి రామ్ షఫర్డ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ చిం తకింది పరంధాములు, ఫెలోషిప్ అందించిన యూజీసీకి, యూనివర్సిటీకి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాంగోపాల్‌పేట్: క్రైస్తవుల సమస్యలను పరిష్క రించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం నియ మించిన సలహా, పాస్టర్స్ వెల్ఫేర్ కమిటీ సమా వేశం కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ వైఎంసీఏలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్ర మంలో క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ సబితతో పాటు కమిటీలోని సభ్యులు పాల్గొన్నారు.

లష్కర్‌లో కృత్రిమ కొలనులు

సికింద్రాబాద్: సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఐదు డివిజన్లలో 174 కృత్రిమ కొలనుల ఏర్పాటు ప్రక్రియను జీహెచ్‌ఎంసీ అధికారులు బుధవారం పూర్తి చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వ హించుకునేందుకు వీలుగా మైదానాలు సిద్ధం చేశారు. అవే ప్రాంతాల్లో బతుకమ్మలు నిమజ్జనం చేసేందుకు కృత్రిమ కొలనులను ఏర్పాటు చేశారు.



రాజరాజేశ్వరీ దేవిగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి



అన్నపూర్ణగా రాజరాజేశ్వరీదేవి అమ్మవారు



అన్నపూర్ణాదేవిగా ప్రశాంత్‌నగర్ భూలక్ష్మి అమ్మవారు

అన్నపూర్ణే సదాపూర్ణే..
శంకర ప్రాణ వల్లభే



అమ్మవారి ఆలయాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన దుర్గాదేవి భక్తజనంతో పూజలు అందుకుంటోంది. దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆలయాలు భక్తులతో పోటెత్తుతున్నాయి. రోజుకొక ప్రత్యేక అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని కన్నులారా వీక్షించి తరించేందుకు భక్తులు క్యూ కడుతున్నారు. పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆధ్యాత్మిక సంద్రంలో మునిగితేలేలా చేస్తున్నాయి. అమ్మవారి ఆలయాలు శోభయామానంగా వెలుగొందు తున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా ఆలయాల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాగా ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చారు. – సికింద్రాబాద్, కాంటోన్మెంట్ సనత్‌నగర్, జోన్ల బృందం



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్



మేడిబావి పోచమ్మ దేవాలయంలో అన్నదానం



విద్యుత్ దీపాలతో వెలుగుతున్న మహంకాళి ఆలయం



కనకదుర్గా ఆలయంలో గాయత్రీ దేవిగా..



హనుమాన్ ఆలయంలో వైష్ణవీ దేవిగా..



ఎల్లమ్మ దర్శించుకున్న అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి



ఎల్లమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



బీదలబస్తీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలకు హాజరైన పోలీసు అధికారులు



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి, పహాడీ హనుమాన్ ఆలయ కమిటీ ప్రతినిధులు



సాయినగర్‌లోని జైదుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

స్వాతంత్య్ర సమరయోధులను గౌరవిద్దాం



జోనల్ కమీషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బౌద్ధనగర్ వాసులు

సాయిప్రసాద్ గౌడ్

బౌద్ధనగర్: స్వాతంత్య్ర సమరయోధులను గౌరవిం చుకోవాలని బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ.. జామై ఉస్మా నియా అంబర్ నగర్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి ప్రతీ సంవత్సరం స్థానికులు సొంత డబ్బులతో అలంకరణ చేస్తుండేవారన్నారు. వచ్చే నెల గాంధీ జయంతి సందర్భంగా జీహెచ్‌ఎంసీ నిధుల ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రతీ ఏరియాలో స్వాతంత్య్ర సమరయోధుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో సదరు విగ్రహాల వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి విగ్రహాలను పూలతో అలంకరించాలని కోరారు. అంతే కాకుండా విగ్రహాల వద్ద పార్టీల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బస్తీవాసులు రవికుమార్, నాగరాజు, నాని, శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌పై దౌర్జన్యం: కేసు నమోదు

రాంగోపాల్‌పేట్: ట్రాఫిక్‌కు అవాంతరాలు కలిగి స్తున్న వారిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరిన ఓ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌పై కొంత మంది కార్మికులు దౌర్జన్యానికి దిగారు. దీంతో తన విధులకు ఆటం కం కలిగించడంతో పాటు దౌర్జన్యానికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివ రాల్లోకి వెళ్తే...ఆర్పీ రోడ్‌లోని కేఎల్‌ఎం మాల్ పక్కన ఓ భవనంలో మాల్ రెనోవేషన్ నడుస్తుం ది. బుధవారం సాయంత్రం సామాగ్రిని తీసుకుని వచ్చిన ఓ ఆటో రోడ్డుపైన నిలిపి ఉంచడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడింది. దీంతో మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ అక్కడికి వచ్చి వాహనాన్ని తొలగించాలని అక్కడున్న సిబ్బందికి సూచించారు. దీంతో అక్కడ గ్లాస్ ఫిట్టింగ్ పనులు చేస్తున్న కార్మికులకు ఇన్‌స్పెక్టర్‌కు మధ్య వాగ్వి వాదం జరిగింది. ఈ క్రమంలో ఇన్‌స్పెక్టర్‌ను విధు లను అడ్డుకోవడంతో పాటు తోసివేసి దౌర్జన్యానికి దిగారు. వెంటనే ఆయన టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీ సులు ఇద్దరు కార్మికులను అదుపులోకి తీసుకు న్నారు. మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. రఘునాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసికున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా ఇన్‌స్పెక్టర్ వచ్చి రాగానే బూతులు తిట్టడంతో పాటు చేయి చేసుకో వడంతోనే గొడవ మొదలైందని అక్కడున్న కొంత మంది కార్మికులు తెలిపారు.

సుస్థిరమైన అభివృద్ధి దిశగా ప్రాజెక్టులు

సనత్‌నగర్: సుస్థిరమైన అభివృద్ధిని సాధించే దిశగా భారత ప్రాజెక్టులు దూసుకుపోతున్నాయని ఫిక్కీ ఎన్విరాన్‌మెంట్, క్లైమేట్ ఛేంజ్ కమిటీ కో–చైర్మ న్, గ్రీన్కో గ్రూపు చీఫ్ సస్టైనబులిటీ అధికారి డాక్టర్ రాంబాబు పరవస్తు అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇం డియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) సెంటర్ సస్టైనబులిటీ లీడర్‌షిప్ ఆధ్వర్యం లో బేగంపేట తాజ్‌వివంతా హోటల్‌లో రెండు రోజుల పాటు జరిగే 15వ ఇండియన్ క్లైమేట్ పాలసీ అండ్ బిజినెస్ కాన్‌క్లేవ్ బుధవారం ప్రారంభ మైంది. ఈ సదస్సుకు హాజరైన రాంబాబు పరవస్తు మాట్లాడుతూ.. స్వచ్ఛమైన అభివృద్ధి విధానం క్యోటో ప్రొటోకాల్ కింద అభివృద్ధి చెందిన, చెం దుతున్న దేశాల్లో కర్బన ఉద్గారాలను తగ్గించేం దుకు పలు ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయన్నారు. ఇందులో భారతదేశంలోని ప్రాజెక్టులు ముందువర సలో ఉంటాయని తెలిపారు. క్యోటో ప్రొటోకాల్ పారిస్ ఒప్పందం మధ్య జపాన్ చేపటిటన జాయిం ట్ క్రెడిట్ మెకానిజం ప్రాధాన్యతను ప్రశంసిం చారు. జపాన్ నిరంతర కృషి ఫలితంగా భారత్, దక్షిణకొరియా, సింగపూర్, స్వీడన్ వంటి దేశాలతో



సదస్సుకు హాజరైన డాక్టర్ రాంబాబు తదితరులు

చేసుకుంటున్న ద్వైపాక్షిక ఒప్పందాలకు మార్గం సుగమం అయ్యిందన్నారు. జపాన్ పర్యావరణ మంత్రిత్వ శాఖ, గ్లోబల్ ఎన్విరాన్‌మెంటల్ బ్యూరో జేసీఎం ప్రాజెక్టులు, ఇంటర్నేషనల్ మార్కెట్ మెకానిజం ప్రిన్సిపాల్ మేనేజర్ కోహే కినామే, ఫిక్కీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ కో చైర్మన్ మీలా జయదేశ్, ఎంఈఎఫ్‌సీసీ మాజీ కార్యదర్శి అశోక్ లావాసా, తెలంగాణ ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్‌మిట్టల్, పారిస్ ఒప్పందం ఆర్టికల్ 6 అమలు భాగస్వామ్య కేంద్రం డైరెక్టర్ కజుహిసా కోకుట్సు, ఉమామహేశ్వరన్ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో కాంట్రాక్ట్ ఉద్యోగుల బైక్ ర్యాలీ

లాలాపేట: వేతనాలు పెంచడంతో పాటు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభ మైన బైక్ ర్యాలీ ఓయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు 30 ఏళ్ల నుంచి నామ మాత్రపు వేతనాలతోనే యూనివర్సిటీకి సేవ లందిస్తున్నామన్నారు. తమ సేవలను గుర్తించి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, యూనివర్సిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 29 వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతు



ఆర్ట్స్ కళాశాల నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు

న్నామన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యచందర్, వెంకట్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ అవసరం

రాంగోపాల్‌పేట్: ప్రతీ వ్యక్తి ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ అవసరమని రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర అన్నారు. బుధవారం చుట్టలబస్తీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్య శిబిరంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా పిడియాట్రిక్, ఈఎన్‌టీ, డెం టల్, డెర్మటాలజీ తదితర విభాగాల వైద్యులు రోగు లను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. నిత్యం బిజీగా ఉండే జీవితంలో చాలా మంది ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తారని, దాని వలన ఏదైన వ్యాధి ముదిరిపోయేంత వరకు గుర్తించలేమన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలని మం దుకు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏడా దికి ఒక మారు ప్రతీ ఒక్కరూ పూర్తి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.



ఆర్‌పీఎఫ్ పోలీసుల సేవా కార్యక్రమాలు



అవగాహన కల్పిస్తున్న ఆర్‌పీఎఫ్ పోలీసులు

సికింద్రాబాద్: ఆర్‌పీఎఫ్ పోలీసులు బుధ వారం పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్‌పీఎఫ్ నుంచి పలువురు ఉద్యోగులు పదవీ విరమణ పొందిన సంద ర్భంగా వారికి పండ్ల బుట్టలు అందించి సత్కరించారు. వీడ్కోలు పలికిన అనంతరం సేవా కార్యక్రమాలతో పాటు ప్రయాణికుల భద్రత కోసం అవగాహన కల్పించారు. ఆర్ పీఎఫ్ కార్యాలయాలు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో మొక్కలు నాటారు. రైల్వే బ్యారక్‌లను శుభ్రపరిచారు. అనంతరం రైల్వే స్టేషన్‌లో ప్రదర్శన నిర్వహించి ప్రయాణికులకు రైల్వేలో భద్రమైన ప్రయాణం కోసం అవగాహన కలిగిం చారు. మహిళలు అప్రమత్తంగా ఉండడం, అనుమానాస్పద పరిస్థితులు, వ్యక్తులు తారసపడిన సందర్భాల్లో 139 నెంబర్‌కు సమాచారం అందించే పద్ధతులను వివరించారు. ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ బీఎస్ సారస్వత్, ఎస్‌ఐలు ఎం.వెంకటరెడ్డి, బి.సుబ్బారావు నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదం



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన సామగ్రిని పరిశీలిస్తున్న పోలీసులు

బౌద్ధనగర్: ప్రమాదవశాత్తు ఓ ఫొటోగ్రఫీ కార్యాలయంలో అగ్ని ప్రమాదం సంభవించిన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. వారాసిగూడలోని స్ట్రీట్ నెం –2లోని ఓ భవనం రెండో అంతస్తులో ఏడాదిగి ఫొటోగ్రఫీ కార్యాలయం ఉంది. ఈ నెల 23న దేవుడి ఫొటోల వద్ద ఉన్న దీపం గాలికి పడిపో వడంతో అక్కడి నుంచి మంటలు చెలరేగి కార్యాలయంలోని సామగ్రికి నిప్పంటుకుంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఆ సమయంలో కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కార్యాలయంలోని మూడు కం ప్యూటర్లు, 7 కెమెరాలు, మూడు సోఫాలు, చిన్న రిఫ్రిజిరేటర్ దగ్ధమయ్యాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక స్ఫూర్తిని చాటిన మహిళలు



పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేసిన విజయ గ్రాండ్యూవర్ అపార్ట్‌మెంట్ మహిళలు

సనత్‌నగర్: జెక్‌కాలనీ విజయ గ్రాండ్యూవర్ అపా ర్ట్‌మెంట్ మహిళలు సామాజిక స్ఫూర్తిని చాటారు. ఇక్కడి మహిళలంతా ఏకమై తలోకొంత జమ చేసి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగం గా ప్రతినిత్యం ప్రజారోగ్యం కోసం తపిస్తూ విధులు నిర్వర్తిస్తున్న జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మి కులకు దసరా కానుకగా వారికి నూతన వస్త్రాలను అందజేశారు. విజయ గ్రాండ్యూవర్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి జెక్‌కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ చందు, మాజీ అధ్యక్షుడు సీహెచ్. అనంతరెడ్డి, సుబ్బరాజు, విశ్వనాథరాజు, శ్రీహరి వెంకట్ సోమ తదితరుల చేతుల మీదుగా కాలనీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందరికీ వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అపార్ట్ మెంట్ మహిళలు చేస్తున్న సేవలను ఈ సందర్భం గా కొనియాడారు. వారు చేపట్టే కార్యక్రమాలకు ఫెడరేషన్ నుంచి ఎల్లవేళలా సహకారం ఉంటుంద న్నారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ మహిళా గ్రూపు సభ్యులు ఎస్.అన్నపూర్ణ, లంకా హైమా వతి, కృష్ణకుమారి, విజయ, సృజన, భాగ్యలత, అమరావతి, సరళ సువర్ణలతో పాటు ప్రభాఅనంత రెడ్డి, బిల్డర రాజా, సాంబశివరావు, సుధాకర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గౌరీ దేవి ఉయ్యాలో..

సనత్‌నగర్: శ్రీ గౌరీదేవి ఉయ్యాలో.. సిరి సంప దలిచ్చు ఉయ్యాలో, శ్రీలక్ష్మీదేవి ఉయ్యాలో.. ఘన మైన కీర్తిని ఉయ్యాలో.. అంటూ బతుకమ్మ పాట లతో జెక్‌కాలనీ ప్రత్యేక శోభను సంతరించుకుం టోంది. కాలనీ ఫెడరేషన్ సహకారంతో బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం జెక్‌కాలనీ రోడ్డునెంబర్–1లోని వాసవీ ఇంద్రప్రస్థ అపార్ట్‌మెంట్ వద్ద బతుకమ్మ వేడుకలు కన్నులపండువగా జరిగాయి. రంగురంగుల పూలతో అందంగా అలంకరించి తెచ్చిన బతుకమ్మ పాటలులను ఒక్కచోట పేర్చి ఆడిపాడారు. బతుకమ్మ నృత్యాలతో కాలనీ హోరెత్తింది. ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణలతో పాటు సభ్యులు, మహి ళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ప్రతినిధులు సుబ్బరాజు, విశ్వనాథరాజు, బిల్డర్ రాజా హాజరయ్యారు.

కన్నుల పండువగా బతుకమ్మ పోటీలు

సికింద్రాబాద్: నియోజకవర్గంలోని స్వయం సహా యక సంఘాల మహిళలకు బుధవారం జీహెచ్‌ఎం సీ అర్బన్ కమ్యూనిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వ హించిన బతుకమ్మ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జీహె చ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి బతుకమ్మ పోటీలను ప్రారంభించారు. సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత, బౌద్ధనగర్ కార్పొరే టర్ కంది శైలజ తదితరులతో కలిసి డిప్యూటీ మేయర్ బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం విజేతలకు బహుమతులను డిప్యూటీ మేయర్ అం దజేశారు. జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఆంజనే యులు, యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.శ్రీనాథ్ తదిత రులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆటలు ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి



జెక్‌కాలనీ వాసవీ ఇంద్రప్రస్థా వద్ద బతుకమ్మ వేడుకల్లో మహిళలు